https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం/ఫిబ్రవరి/12/2023
https://vijayamdaily.com



## అసెంబ్లీలో..
# ఒకే ఒక్కడు
### భట్టి వర్సెస్ మంత్రులు

- అధికారపార్టీపై ప్రశ్నల వర్షం
- ప్రజల పక్షంగా గొంతు వినిపిస్తున్న భట్టి విక్రమార్క
- మూకుమ్మడిగా మంత్రివర్గం కౌంటర్ టూ ఎన్ కౌంటర్
- అసెంబ్లీలో శభాష్ అనిపించుకున్న సీఎల్పీ నేత

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ అసెంబ్లీ.. మొత్తం 119 మంది సభ్యులు.. బీజేపీకి ముగ్గురు, ఎంఐఎంకు 7గురు, అధికార బీఆర్ఎస్ పార్టీ కి 104 మంది ఎమ్మెల్యేలు.. అందులో సీఎంతో పాటు 18 మంది మంత్రులు.. అయితే ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ కు ఉన్నది ఐదుగురు ఎమ్మెల్యే.. అందులో ఈ అసెంబ్లీ సమావేశాలకు వచ్చింది నలుగురు.. సీతక్క ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రలో ఉన్నారు.. అడపాదడప శ్రీదర్ రెడ్డి ప్రశ్నిస్తున్నప్పటికి సీఎల్పీ నేత మాత్రం 'ఒకే ఒక్కడు' గా మిగిలారు.. ప్రతిపక్షహెూదా కూడా లేదు.. ఆ హెూదాను ఎంఐఎం పొందినప్పటికి కాంగ్రెస్ నుంచి సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఒక్కడే . ఆయన 104 మంది ఎమ్మెల్యేలకు సవాల్ చేస్తూ, ప్రశ్నలను సందిస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. రోడ్లు, రవాణా, నీటిపారుదల, ఐటీ, కార్మిక, విద్యా, వైద్యం ఇలా అనేక శాఖలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.. ప్రభుత్వాన్ని ప్రశ్నలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేశాడు. కాంగ్రెస్ ఏం చేయలేదంటున్న అధికార పార్టీ మంత్రులకు సమాధానమిస్తూనే గతంలో ఏం చేశారో, ఇప్పటి ప్రభుత్వం ఏం చేసిందో..? ఏం చేస్తుందో సూటిగా ప్రశ్నించడంతో అధికారపార్టీని ఉక్కిరిబిక్కిరి చేసే ప్రయత్నం చేశాడు. అయినప్పటికి మంత్రులు భట్టికి కౌంటర్ టూ ఎన్ కౌంటర్ చేస్తూ షెటేర్లు వేస్తూ అందర్ని అసెంబ్లీ వైపు తిప్పుకున్నే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షం నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే, అధికార పక్షం అద్భుతంగా షెటేర్లు వేస్తూ,ప్రశ్నలకుసమాధానమిస్తూ రాజకీయంగా కాకుండా అసెంబ్లీని ఈ విధంగా నడిపించాలంటూ నిరూపించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే

2లో



# కేసీఆర్ మాటలను నమ్మొద్దు

### మంచి చేసేది కాంగ్రెస్.. మాటలు చెప్పేది బీఆర్ఎస్

(ఇల్లందు-విజయం న్యూస్)

- మంచి చేసేది కాంగ్రెస్..మాటలు చెప్పేది బీఆర్ఎస్
- తొమ్మిదేళ్ల నుంచి మాయమాటలు గారడినే
- పోడు భూములకు పట్టాలు ఇస్తా అన్నడు
- కుర్చీ వేసుకుని కుర్చుంటా అన్నడు..
- అసెంబ్లీలో మాటిచ్చిండు..పంపిణీ చేయలేక చేతులేత్తేసిండు
- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- పోడు రైతులకు మేమే పట్టాలిస్తాం
- 2006లో పదివేల ఎకరాలకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్ ని చిత్తుగా ఓడిద్దాం.. కాంగ్రెస్‌ని గెలిపించుకుందాం
- పథకాలను తలదన్నే పథకాలను ఏర్పాటు చేసుకుందాం
- సింగరేణి కార్మికుల సమస్యలకు కేసీఆరే కారణం.
- ఇల్లందులోని పబ్లిక్ మీటింగ్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

3లో



## ప్రజా సమస్యలు
# గుర్తించేవారేవ్వరు..?




- తల్లాడ అభివృద్ధికి సీఎం హామి
- బహిరంగ సభ సాక్షిగా రూ.10కోట్లు మంజూరు చేసిన సీఎం
- సీఎం హామితో పంచాయతీ రూపురేఖలు మారుతాయా.
- దశాబ్దాలుగా ఉన్న సమస్యలు తీరేనా.
- పాత పద్ధతినే పాటిస్తారా..?

మిగతా 2లో..

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# అసెంబ్లీలో ఒకే ఒక్కడు

(మొదటిపేజీ తరువాయి)

గత కొద్ది రోజులుగా అసెంబ్లీలో శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి.. అందులో మొదటి రెండు రోజుల పాటు బడ్జెట్ పై గవర్నర్ ప్రసంగం, ఆ తరువాత ధన్యవాదాలపై సమావేశం జరిగింది. అనంతరం రెండు రోజులుగా పద్దులపై చర్చ జరుగుతోంది.. ఒన్ సైడ్ వార్ అవుతుంది తెలంగాణ అసెంబ్లీలో అని అందరు ఊహించి ఉంటారు.. కానీ అక్కడ మాత్రం అందుకు భిన్నంగా అసెంబ్లీ నడుస్తోంది.. అసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.. ఒకేఒక్కడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాడు.. దానికి ప్రభుత్వ మంత్రులు సమాధానాలిస్తూనే షెటేర్లను సందించారు.. దీంతో అసెంబ్లీ అసక్తికరంగా మారింది.

**అన్ని శాఖలపై ప్రశ్నల వర్షం**

అసెంబ్లీ సమావేశాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించాడు. ఒక్క శాఖ కాదు. అనేక శాఖలకు చెందిన ప్రశ్నలు సంధిస్తూ మంత్రులను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజలకు ఏం చేసిందో..? తెలంగాణకు ఏం ప్రాజెక్టులను నిర్మాణం చేసిందో చెబుతూనే మరో పక్క తెలంగాణ ప్రభుత్వం ఏం చేయలేదో..? నిధులేందుకు ఇవ్వలేదో మంత్రులను సూటిగా ప్రశ్నిస్తున్న పరిస్థితి అసెంబ్లీలో కనిపిస్తోంది. కాళ్లేశ్వరంపై, సీతారామాప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్ ఇలా అనేక పెద్ద, చిన్న తరహాప్రాజెక్టులపై ప్రశ్నల వర్షం కురిపించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మరో పక్క విద్యా, వైద్యంపై కూడా మండిపడ్డారు. గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలతో పాటు రాష్ట్రంలో ప్రైవేట్ మాఫీయాపై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రైవేట్ మాఫీయాకు ప్రభుత్వానికి సంబంధం ఉందన్నట్లుగానే ఆరోపణలు చేస్తూనే ప్రైవేట్ మాఫీయాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే ఖమ్మం జిల్లాలో వైద్యం పరిస్థితి, ఆయన స్వంత నియోజకవర్గంలో వైద్యం పరిస్థితిపై ప్రశ్నించారు. దీనికి మంత్రి హరీష్ రావు సమాధానం ఇస్తూనే ఆయన భట్టి పై ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్లో పోటోలతో సహా అభివద్ధిని చూపిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేసిన పనులపై మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో ప్రస్తావిస్తే సీఎల్పీనేత భట్టి విక్రమార్క అందుకు భిన్నంగా మాట్లాడుతూ మంత్రివర్గానికి షాక్ నిచ్చే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ ను అభివద్ధి చేసిందేవ్వరో ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఐటీకన్వర్షన్ ఇలాంటి పోటోలో కూడా చూపిస్తే బాగుండు అంటూ మంత్రి కేటీఆర్ కు షెటేర్లను వేస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. ఇక నీటిపారుదల విషయంలో ప్రభుత్వంపై ద్వజమెత్తితే, అందుకు తగ్గట్లుగా మంత్రులు భట్టిపై తిరగబడ్డారు. ప్రశ్నలతో భట్టిని మాట్లాకుండ చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికి భట్టిదే పైచెయ్యి అయ్యిందనే చెప్పాలి. ఇక రాష్ట్రంలో జరుగుతున్న హత్యలపై, అక్రమ అరెస్టులపై భట్టి దాడి చేశారనే చెప్పాలి. దీంతో మంత్రులు మధ్యలోనే కల్పించుకుంటుడంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఒక రకమైన వాధనతో ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేశాడు. ప్రభుత్వంలో వందమంది ఉండోచ్చు, ప్రతిపక్షంగా ఒక్కడే ఉండోచ్చు..కానీ ప్రతిపక్షం గొంతు వినిపించకుండా నొక్కేస్తే ప్రజాస్వామ్యమంటారా..? అంటూ మైక్ అపినప్పుడల్లా స్పీకర్ పై మండిపడుతున్న తీరు చూడముచ్చటగొలిపింది.

**జర్నలిస్టులకు అండగా భట్టి**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని 2014లో ఎన్నికలంటే ముందు చెప్పిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు ఇండ్ల ప్లాట్లు ఇవ్వలేదని, ఎందుకు ఇవ్వడం లేదంటే సుప్రీంకోర్టులో కేసు ఉంది అందుకే ఇవ్వడం లేదని చెప్పరని, కానీ ఇప్పుడు కోర్టు క్లీయరెన్స్ ఇచ్చింది కదా...ఎందుకు ఇవ్వడం లేదని మంత్రులను ప్రశ్నించారు. బిల్లులు ఆగిపోయి సర్పంచుల ఆత్మహత్యలు, పోలీసులకు పదోన్నతలు, ఉపాధ్యాయుల ఆందోళనలు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళన, వీఆర్ఏ ల సమస్య పరిష్కారం, గ్రామీణ వైద్యుల సమస్యలు, ప్రజా సమస్యలపై ప్రశ్నలు సందించారు. 24గంటల విద్యుత్, రైతుల కష్టాలు, అదనపు చార్జీల పేరుతో దోపిడి ఇలాంటి అన్నటిపై ప్రశ్నలసందించిన భట్టి విక్రమార్క ప్రతిపక్ష పార్టీ నాయకుడి పాత్రను అద్భుతంగా పోషిస్తున్నారు. దీంతో అసెంబ్లీలో భట్టి అన్న, భట్టి గారు అంటూ మంత్రులు చెబుతుంటే ఆశ్చర్యంగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తానికి అసెంబ్లీలో బీఆర్ఎస్ దే వన్ సైడ్ వార్ అనుకున్న తరుణంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నలతో భట్టి వర్సెస్ మంత్రులు అన్నట్లుగా మారిపోయింది. ఎక్కడా ఇతర తప్పుడు మాటలు, తప్పుడు లాంగ్వేజీ లేకుండా చాలా హుందాగా నడిసింది తెలంగాణ అసెంబ్లీ.. అంతే కాకుండా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 'వన్ ఆఫ్ ది విక్రమార్కుడిగా' మారిపోయారు.

## ఆదివాసులపై కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

**ఆదివాసి సీనియర్ నాయకుడు పూనెం సాయిదొర**



**నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 11/అని న్యూస్:-**

తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసులను అడవి ఆక్రమణ దారులుగా చిత్రీకరించడాన్ని ఆదివాసి సీనియర్ నాయకుడు పూనెం సాయి దొర తీవ్రంగా ఖండించారు. ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, నూగురు కాలనీలో ఆదివాసీలు అత్యవసర సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. సాయి దొర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులు హోమీ పత్రాలు ఇస్తేనే అటవీ హక్కు పత్రాలు మంజూరి ఉంటుందనడం పీసా చట్టాన్ని కాల రాయడమేనంటూ ధ్వజమెత్తారు. మైదాన ప్రాంతాలలో ఉండే వాల్మీకి బోయ,ఖాయితీ లంబాడా, మాలి, భేదార్, కిరాత, నిషాద, పెద్ద బోయలు, తండయారి, చుడువార్లు, భాట్ మధువార్లు, చమార్ లను ఎస్టీ జాబితాలో కలిపే విధంగా తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి ఏజెన్సీ ఆదివాసులకు క్షమాపణ చెప్పాలన్నారు. రాజకీయ లబ్ది కోసం ఆదివాసులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. అదిలాబాదు నుండి భద్రాచలం వరకు ఆదివాసి ప్రజలు ఏకమై గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈసమావేశంలో రవి,మోహన్,రమేష్,పార్థు తది తరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గుర్తించేవారేవ్వరు..?

**తల్లాడ, ఫిబ్రవరి 08(విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ మేజర్ పంచాయతీ ఈసారి అయినా అభివృద్ధి పథంలో నిలుస్తుందా..? ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ పంచాయతీ సర్పంచులు అధికారులు ఎంతవరకు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తారు..? మేజర్ పంచాయతీ అభివద్ధికి సీఎం కేసీఆర్.10 కోట్ల నిధులను మంజూరు చేస్తానని ప్రకటించగా, ఆ డబ్బులతో పంచాయతీ సమస్యలు పరిష్కారమవుతాయా..? సీఎం హామి నేరవెరుతుందా..? ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందా..? పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీగా ఉంది. మేజర్ పంచాయతీగా ఉన్న తల్లాడలో సమస్యలు సమస్యలుగా, ప్రశ్నలుగానే ఉన్నాయి. ఆ సమస్య పరిష్కరం కాలేదు. తల్లాడ మేజర్ పంచాయతీలో అనేక సమస్య దర్శనమిస్తున్నాయి. డ్రైనేజ్, సీసీ రోడ్లు, పబ్లిక్ టాయిలెట్స్, స్మశాన వాటికల అభివృద్ధి, ప్రధాన కూడలి నిర్మాణం, ఇలా అనేక సమస్యలు పంచాయతీ ముందు సవాల్ నిలుస్తుంది.





**మేజర్ పంచాయతీకి రూ.10కోట్లు మంజూరు చేసిన సీఎం**

ఇటీవలే ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ అవిర్భావ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు హాజరైన సీఎం కేసీఆర్ మేజర్ పంచాయతీలకు ఒక్కోక్క పంచాయతీకి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వేదికపై సభా సాక్షిగా ప్రకటించారు. దీంతో తల్లాడ మేజర్ పంచాయతీకి మోక్షం లభించినట్లైంది. సీఎం ప్రకటనతో తల్లాడ ప్రజలు, ప్రభుత్వ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లాడ మోక్షం లభించిందని, తల్లాడ పంచాయతీ మరింతగా అభివృద్ధి జరుగుతుందని ఆశపడ్డారు. అయితే ఆ డబ్బులు ఇప్పటి వరకు మంజూరు కాలేదు కానీ.. సీఎం ప్రకటనతో తల్లాడ పంచాయతీ రూపురేఖలు మారిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

**సమన్వయంతో అభివృద్ధి చేస్తారా..?**

ఈసారి అయినా ఈ సమస్యలన్నీ తీర్చేసి పంచాయతీని అభివృద్ధి పదంలో నడిపిస్తారా..? నాయకులు ఎంతవరకు ప్రజా సమస్యల మీద వాటిని తీర్చే ఉద్దేశంతో ఉన్నారు.. ప్రజా సమస్యలు తీర్చి రానున్న ఎన్నికలలో ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారా.. లేదా ఎప్పటిలాగే కొత్త హామీలతో ప్రజలను మభ్యపెడతారా.. మండల నాయకులు అధికారులు పంచాయతీ సిబ్బంది పంచాయతీలో ఉన్న సమస్యలు మీద ప్రణాళిక సిద్ధం చేశారా..? కేవలం సిసి రోడ్లకే పరిమితం అవుతుందా..? దళిత కాలనీలో ఉన్న అనేక సమస్యలు ఇప్పటికీ అలాగే మిగిలిపోయాయి. నాయకులకు ఓట్ల సమయంలో గుర్తు వచ్చే దళిత కాలనీలు నిధులు వచ్చి అభివృద్ధి చేసే సమయంలో ఎందుకు దళిత కాలనీలలో మర్చిపోతున్నారు. ఒక పంచాయతీ వ్యవస్థకు వార్డ్ మెంబర్లు దగ్గర నుంచి పంచాయతీ ఎంపీడీవో అధికారి వరకు పర్యవేక్షణ చేస్తూ ఉంటారు. తల్లాడ మేజర్ పంచాయతీకి అనేక రకాలుగా నిధులు వస్తున్న ఇక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. తల్లాడ మేజర్ పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలు సుమారు 10,193 మంది ప్రజలు నివసిస్తున్నారు. 14 వార్డులుగా విభజించి పంచాయతీ పాలన అందిస్తుంది. మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న మంగాపురం కొత్త పంచాయతీగా ఏర్పడడంతో మూడు గ్రామాల ప్రజలు మాత్రమే పంచాయతీ పరిధిలో ఉన్నారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య కనిపిస్తుంది. మేజర్ పంచాయతీ పరిధిలోని కొన్ని కాలనీలకు మిషన్ భగీరథ నీరు ఇంతవరకు రావడం లేదు. త్రాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న వార్డ్ మెంబర్లు తమ వార్డు పరిధిలో ఉన్న సమస్యలపై అధికారులకు విన్నవించి సమస్యలను పరిష్కరిస్తారా. తమ మీద ఉన్న నమ్మకంతో గెలిపించిన ప్రజలకు న్యాయం చేస్తారా. ఎండాకాలంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండటంతో అనేకమార్లు పంచాయతీ పరిధిలోని ఖాళీ బిందెలతో పంచాయతీ భవనం దగ్గర ధర్నాలు చేసిన సందర్భంగా అనేకంగా ఉన్నాయి. వర్షాకాలంలో కొన్ని కాలనీలలో మనిషి చనిపోతే కనీసం అంత్యక్రియలు చేయడానికి కూడా వీలు లేకుండా చెరువు నీటిలో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సంబంధిత అధికారులు పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలపై ప్రణాళిక సిద్ధం చేసి ఈసారి అయినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# కేసీఆర్ మాటలను నమ్మొద్దు



(ఇల్లందు-విజయం న్యూస్)

ఎన్నికలు వస్తున్న తరుణంలో మాటల మాంత్రికుడు మాయమాటలతో జనం ముందుకు వస్తాడు.. ఇదిగో మీ చేతిలోకే వచ్చేస్తున్నట్లు మోసపూరిత మాటలు చెప్పి మళ్లి గెలిచేందుకు కుట్రలు పన్నేస్తాడు.. ఆయన మాయమాటలు వినివిని 9ఏళ్లు గడిచిపోయినయ్, ఇంకా వినుకుంటూ పోతే మన ఒంటిపై బట్టలను కూడా అమ్మెస్తడు.. అందుకే సీఎం కేసీఆర్ మాటలను ఎవరు నమ్మొద్దని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ టీమ్ ను తరిమికొట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఎలక్షన్ ముందు గారడి చేస్తున్నాడని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. పాదయాత్రలో భాగంగా ఇల్లందుకు చేరుకున్న రేవంత్ రెడ్డి శనివారం రాత్రి జగదాంబ సెంటర్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ను నమ్మితే ప్రజలంతా తీవ్రంగా మోసపోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు వేలాధి సార్లు అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. అబద్దాలతో తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అర్థిక వ్యవస్థలో కుంగిపోయే విధంగా చేశారని పేర్కొన్నారు. ఒక్కోక్కరిపై సుమారు 2లక్షల అప్పు చేసిన ఘనుడు తెలంగాణ ముఖ్యమంత్రి అని, మరోసారి గెలిపిస్తే ఒక్కోక్క తలపై రూ. 10లక్షల అప్పు చేసి చేతులేత్తేస్తాడని అన్నారు.

**పోడు భూమిలిస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ..?**

తెలంగాణ రాష్ట్రంలో రెండవ సారి అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ అసెంబ్లీలో పోటు మగాడిలా పోడు రైతులందరికి కుర్చోని పట్టాలిస్తామని హామినిచ్చారని, ఇప్పుడేక్కడికి పోయాడో అర్థం కావడం లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 2006లో 6000 మందికి పదివేల ఎకరాలు భూమికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద రైతులకు పట్టాలిచ్చిందన్నారు. కేసీఆర్ 9 సంవత్సరాలైనా ఇప్పటివరకు పట్టాల అంశమే లేదని పేర్కొన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క పలుమార్లు అసెంబ్లీలో డిమాండ్ చేసిన కేసిఆర్ పెడచెవిన పెట్టారని పేర్కొన్నారు. కెసిఆర్ కి అధికారం కోసమే ఉద్దేశంతోటే అనవసరమైన వాగ్దానాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామినిచ్చారు.

**24గంటల ఉచిత కరెంటేక్కడ..?**

దేశంలో ఎక్కడ లేని విధంగా 24గంటల విద్యుత్ ను అందిస్తున్నామని గొప్పలు చెప్పిన మాటల మాంత్రీకుడు, ఇప్పుడేందుకు 24గంటల కరెంట్ ఇవ్వడం లేదో చెప్పాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. కరెంట్ సరైన టైమ్ లో రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అంతే కాకుండా ఏసీడీ పేరుతో రైతులను నట్టెట ముంచేస్తున్నారని, జనం నోట్లో మన్నుకొడుతున్నారని, ఏ ఒక్కరు కూడా ఏసీడీ చార్జీలు చెల్లించోద్దని రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏసీడీ చార్జీలను రద్దు చేస్తామని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీ అంటూ గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు రైతు రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. 2లక్షలను అందరికి ఒకే సారి రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. మాయమాటలు చెప్పడం కాంగ్రెస్ వల్ల కాదని, చేసేదే చెబుతామని అన్నారు.

**బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ప్రకటించండి: రేవంత్ రెడ్డి**

ప్రజలందరు సీఎం కేసీఆర్ మాయమాటలను నమ్మొద్దని, ప్రస్తుతం ఆయన ఇచ్చిన వందలాధి హామిల గురించి పట్టించుకుని కేసీఆర్ కొత్త హామిలతో ప్రజల వద్దకు ఎన్నికల కోసం వస్తాడని, ఇప్పటికైనా ప్రజానీకం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప ఎవరు బాగుపడనట్టు చూడలేదన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఉద్యోగులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

**కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యేలను**

వదలంకాంగ్రెస్ నుంచి గెలిచి వెళ్లిపోయిన 12మంది ఎమ్మెల్యేలను వదిలేది లేదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి ఇతర పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అధికారంలోకి వస్తే విచారణ చేపడతామని పేర్కొన్నారు. ఇల్లందు ఒకప్పుడు 8,000 మంది కార్మికులతో కలకల్లాడిందని, నేడు కేవలం 600 మందితోనే విలవిల్లాడిపోతుందన్నారు. పురిటిగడ్డకు జన్మస్థలమైన ఇల్లందు కు అండర్ గ్రౌండ్ మైన్ లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా పురిటిగడ్డకు పూర్వం వైభవం తీసుకొస్తానని హామినిచ్చారు. కేంద్రం ఓసిలన్ని ప్రైవేటి కరణ చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేయలేక చేతులు కట్టుకొని ఉందని ఆరోపించారు. మేము అధికారంలోకి వస్తే మొత్తం సింగరేణి పూర్వం వైభవం తీసుకొస్తామని కార్మికులకు ప్రజలకు వాగ్దానం చేశారు. గిరిజన టీచర్లకు ప్రమిషన్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోడు భూములపై సీతక్క మాట్లాడితే అసెంబ్లీలో కేసీఆర్ రంకెలేశారని, ఎక్కడికెళ్లినా ఆదివాసీ, గిరిజనులు పోడు భూమిపైనే అడుగుతున్నారని అన్నారు. 2024, జనవరి 1 న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అర్హులైన అందరికీ పోడు భూములకు పట్టాలు ఇస్తామని భరోసా ఇస్తున్నానని హామినిచ్చారు. పోడు భూములపై కేసీఆర్ లో గుబులు పుట్టిందని, గిరిజనులు, ఆదివాసులు కాంగ్రెస్ కు అండగా ఉంటున్నారని.... పోడు



భూములకు పట్టాలిస్తామని ప్రకటించారు. మంచిర్యాల ప్రాంతంలో పోడు భూముల గురించి చంటి పిల్లలపై దాడులు చేయిస్తే సీతక్క అండగా నిలిచిందన్నారు. తాడ్వాయి అడవుల్లో అడబిడ్డలను చెట్లకు కట్టేసి కొడితే మేం వెళ్లి అండగా నిలిచామని అన్నారు. తొమ్మిదేళ్లుగా పోడు భూములకు ఎందుకు పట్టాలివ్వలేదని ప్రశ్నించారు. అసెంబ్లీని అడ్డుపెట్టుకుని కేసీఆర్ ప్రజల్ని మోసం చేయాలని చూస్తున్నారని, కాంగ్రెస్ సభకు వెళితే పోడు భూములకు పట్టాలు రావని చెబుతున్నారటా అని అన్నారు. బిడ్డా పోడు భూములకు పట్టాలు ఎలా రావో చూస్తామని హెచ్చరించారు. పట్టాలు ఇవ్వకుంటే అడవుల్లోకి ఓట్లు అడగడానికి వస్తే.. మీపై తిరగబడటం ఖాయమని, ప్రజలందరు తిరగబడాల్సిన అసవరం ఎంతైన ఉందన్నారు. కేసీఆర్.. మా గిరిజనులు నీ వెయ్యి ఎకరాలలో గుంట భూమి ఆడిగారా? , నీ బ్యాంకులో ఉన్న కోట్లలో చిల్లిగవ్వ ఆడిగారా? తొమ్మిదేళ్లుగా పోడు భూములకు ఎందుకు పట్టాలివ్వలేదు? అన్ని ప్రశ్నించారు. అర్హులైనవారికి 11 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిచే వరకు కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందన్నారు. వాల్మీకి బోయలని ఎస్టీ లలో చేరుస్తా అన్న కేసీఆర్ ఇప్పటివరకు హామీని నిలబెట్టుకోలేదున్నారు. పిట్టను గురి పెట్టి కొట్టినట్లు బోయలు కేసీఆర్ ను గురి పెట్టి ఓడించడం ఖాయమన్నారు. జీవో నెంబర్ 3 ప్రకారం గిరిజన టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఇసుక , ఇటుక దందాల్లో.. సీతారామ ప్రాజెక్టు ఆగినా.. ఏదయినా హరికి తెలుసు అంటున్నారట, 30 శాతం కమీషన్ ఇచ్చినంకనే లెక్క అంటున్నాడట..రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించడం కేసీఆర్ తో కాదని, అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాకారం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇళ్లు లేని పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల సాయం అందిస్తామని, రూ. 5వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతును ఆదుకుంటామని, ప్రతీ పంటను ప్రభుత్వమే కొని దళారి వ్యవస్థను పాతర వేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. ఖాళీగా ఉన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని, పేదలకు, కష్టాల్లో ఉన్న వారికి అభయం ఇచ్చే హస్తం కాంగ్రెస్ అని అన్నారు. అభయ హస్తం మిమ్మల్ని కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, డాక్టర్ రవి, చీమల వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు

# ఈ రోడ్డుకు మోక్షం ఎన్నడు?

## -మూడు గ్రామాల రైతుల ఇబ్బందులు

**ఏన్కూర్, ఫిబ్రవరి 11 (విజయం న్యూస్)**

ఏన్కూర్ మండలం బురద రాఘవాపురం, కేసు పల్లి, గ్రామాల నుంచి జూలూరుపాడు మండలం, రాజారావుపేట గ్రామం మధ్య రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు 12 కిలోమీటర్ల ఈ రోడ్డు అద్వానంగా ఉండడంతో మూడు గ్రామాల రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రైతులు ఇబ్బందులు వర్ణనాతీతం. ఎన్నో ఏళ్ల నుంచి అవస్థలు పడుతున్నారు. అక్కడక్కడ చిన్న వాగులు ఉండడంతో వర్షాకాలంలో తమ





పొలాలకు వెళ్లాలంటే రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రాళ్లు తేలి గుంతలు పడి రోడ్డు అద్వానంగా దర్శనమిస్తున్నది. పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడం జరిగింది. బీటీ రోడ్డు నిర్మాణం జరిగితే బి. ఆర్ పురం, కేసు పల్లి గ్రామాల ప్రజలు జులురుపాడు మీదగా కొత్తగూడెం వెళ్లేందుకు అవకాశం ఉన్నది. దూరాభారాలు తగ్గుతాయి.



ఈ బీటీ రోడ్డు గురించి ముమ్మర ప్రయత్నాలు జరిగినప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చక పోవడంతో రైతులు, వాహనదారులు అసంతృప్తి , ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి బిటి రోడ్డు మంజూరి చేయాలని రైతులు కోరుతున్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రేషన్ కిట్స్ ను పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ,ఎమ్మెల్యే సండ్ర

**విజయం న్యూస్ సత్తుపల్లి**

ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో టీవీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ ను రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి పల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ 2025 కల్లా దేశంలో టీబీ వ్యాధి లేకుండా చేస్తామని ప్రధాని ఇచ్చిన పిలుపు మేరకు తమ హేటిరో సంస్థ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని టీబీ వ్యాధిగ్రస్తుల కు మూడేళ్ల పాటు కొట్టిన్నర రూపాయల విలువ కలిగిన న్యూట్రేషన్ కిట్స్ ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతకముందు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ఎటిరో సంస్థ ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ రంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో అభివృద్ధి చేస్తుందని అన్నారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను కేటాయించిందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖను ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సమర్థవంతంగా నడుపుతున్నారని కొనియాడారు. కరోనా వంటి సంక్షోభ సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలను సమాజం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. కార్యక్రమం లో ఉన్న తల్లాడ కు చెందిన ముగ్గురు టీబీ వ్యాధిగ్రస్తులైన చిన్నారుల పూర్తి విద్యకు కావల్సిన సహాయ సహకారాలను తమ



సంస్థ ద్వారా అందిస్తానని బండి పార్థసారథి రెడ్డిహామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్ హైమావతి శంకర్ జడ్పిటిసి కుసుంపూడి రామారావు గ్రంథాలయం చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు ఆత్మ కమిటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి డాక్టర్లు హెడ్ నర్సులు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా పండిత్ దీన్ దయాల్ వర్ధంతి



**ఏన్కూర్, జనవరి 11 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ మాట్లాడుతూ... ఏకాత్మ మానవవాదాన్ని ప్రవచించి అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నారుకుళ్ళ వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు మోర బోయిన కృష్ణ, వేలప్రోలు వెంకన్న, మండల కార్యదర్శి నవీన్ సీహెచ్ సత్యనారాయణ, వజినేపల్లి దుర్గ య్య, ఎస్ కే జఫర్ మియ, రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన పొంగులేటి

**(ఖమ్మం-విజయంన్యూస్):**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని చెర్వుకొమ్ముతండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాలను సందర్శిచారు. చెర్వుకొమ్ముతండాలో గుగులోత్ భీముడి కుటుంబాన్ని పరామర్శించారు. వేపకుంట్లలో నేలాల ప్రసాద్ కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుక్కల సంగయ్య దంపతులు ఇటీవల వివాహం చేసుకోగా ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. కంటిపుడి వరదానం, పగిళ్ళ సుభద్ర కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చింతగుర్తిలో లుర్థుమాతా నూతన దేవాలయ ప్రతిష్ఠమహోత్సంలో పాల్గొన్నారు. అదేవిధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాల్లో పాల్గొని కొత్తజంటలను ఆశీర్వదించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, బోడా శ్రావణ్ కుమార్, ధరావత్ రామ్మూర్తి నాయక్, గుర్రం



సత్యనారాయణ, తాళ్ళూరి రాము, అరివికట్ల సుధీర్, ఎస్.కె. ఆరీఫ్, మూడు చిన్నా నాయక్, తమ్మిన్ని నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బాలాజీ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ధరావత్ సుధాకర్, కొత్త కొమరయ్య, కేలోతు దేవ్సింగ్, జగ్గయ్య, పరికపల్లి శ్రీను, భూక్యా నర్సింహారావు, గుగులోత్ తులిష్యానాయక్, గుగులోత్ లక్ష్మణ్, ఆంబోతు వీరూ తదితరులు ఉన్నారు.

# దర్గమ్మకు ఎంపీపీ దొడ్డ నివాళి.



**తల్లాడ ఫిబ్రవరి 11 విజయం న్యూస్:**


తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన పావురాల దర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమం కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై దర్గమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వీర మోహన రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలంకోటిరెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి,పార్టీ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, తదితరులు దర్గమ్మకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# డెస్క్ జర్నలిస్టులు.. వర్కింగ్ జర్నలిస్టులే

## ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ అల్లం నారాయణకు వినతి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డెస్క్ జర్నలిస్టులు

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 11(విజయంన్యూస్):**

డెస్క్ జర్నలిస్టులు..వర్కింగ్ జర్నలిస్టులేనని, జర్నలిస్టులకు కేటాయించే ఇండ్ల స్థలాల ప్రక్రియలో అర్హులైన డెస్క్ జర్నలిస్టులకు అందుతాయని రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు వెళ్తున్న నేపథ్యంలో శనివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హెూటల్ లో టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాపురం శ్రీనివాస్, బొమ్మగాని వంశీ(పిచ్చయ్య)ల ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణను కలిసి మెమోరాండం ను అందజేశారు. అనంతరం టీజేఎఫ్ నూతన డెస్క్ జర్నలిస్టుల కమిటీని అల్లం నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ... జనవరి 18న ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పక్షం రోజుల్లోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు కు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, తన్నీరు హరీష్ రావులు వేగవంతం చేసి జర్నలిస్టుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెస్క్ జర్నలిస్టుల యూనియన్ ఉపాధ్యక్షులు రతన్, అచ్చిరెడ్డి, కోశాధికారి అంజి, టీజేఎఫ్ నాయకులు రాజేంద్రప్రసాద్, యలమందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, పి. తిరుపతిరావు బిక్కి గోపి తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రామానుజం



విజయం న్యూస్ సత్తుపల్లి : సత్తుపల్లి కల్లూరు డివిజన్ కి జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చిన నూతన ఏసీపీగా రామానుజం శనివారం ఉదయం సత్తుపల్లి ఏసీబీగా బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో గతంలో పనిచేసిన అనుభవాలు ఉన్నదృష్ట ప్రజలందరికీ శాంతి భద్రతలు కల్పిస్తానని ఆయన అన్నారు, ఈ సందర్భంగా ఆయన కు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్, పెనుబల్లి రూరల్ సీఐ ఎనోష్ కుమార్, సత్తుపల్లి పట్టణ ఎస్ఐ రాము, కల్లూరు తల్లాడ, మండల ఎస్సైలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మనుషులంతా కక్షలు, కార్పణ్యాలు మానాలి

## క్షమించడమనేది అత్యుత్తమ లక్షణం ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస్ రావు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని క్షమా గుణం అలవర్చుకోవాలని, క్షమించడం అనేది అత్యుత్తమ లక్షణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాకట్ట్ టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం న్యాయసేవా సదన్లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గంలో ప్రయాణించాలని సూచించారు. సమాజ సుఖ, శాంతులకు రాజీ మర్గమే ఉత్తమమన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అదాలత్ ధ్యేయమని అన్నారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. సత్వర న్యాయం అందుబాటులో వున్న సమాజం వున్న దేశం ప్రగతి సాధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు



కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్లు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడతూ గత సంవత్సరం జాతీయ లోక్ అదాలత్లో మొత్తం 62,587 కేసులు పరిష్కారం అవగా ఇందులో 574 సివిల్ కేసులున్నాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ బ్యాంకు మరియు ఇతర ఆర్థిక సంస్థలు కక్షిదారులు పట్ల ఉదారంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. దేనీరూథ్, ఎన్.అమరావతి, కె.ఆశారాణి, పి.మౌనిక, ఎన్.శాంతిసోని, ఆర్. శాంతిలత, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిణి రేణుక రాజ్ కుమార్, యూనియన్ బ్యాంకు డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్లు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు.

# రోడ్లకు ఇరువైపులా చనిపోయిన మొక్కలు "దిక్కు ఎవరు"

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ఎన్నో లక్షలు పెట్టి ప్రయోజనకరం అయినటువంటి పథకాలు పెడితే వాటి ప్రయోజనం శూన్యం ప్రభుత్వం మాత్రం హరితహారం పేరుతో లక్షలకు లక్షల రూపాయలు ఖర్చు చేసింది గ్రామ శివారులో హరితహారం బోర్డులు మాత్రమే పరిమితమయ్యాయి చెట్లుకు నీరు పోయకపోవడంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు చనిపోయాయి నాటిన చెట్లు బతకలేదు హరితహారం మొక్కల పెంపకం పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపి కనీసం మొక్కలకు నీళ్లు కూడా లేకపోవడం బాధాకరం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అడవి శాతం పెంచాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ అడవి శాతం పెరగటం లేదు కానీ హరితహారం పేరుతో లక్షల లక్షల డబ్బులు మాయమవుతున్నాయి ఇకనైనా ఉన్నతాధికారులు వీటిపైన పర్యవేక్షణ చేసి మొక్కలను సంహరి సంరక్షించగలరని గ్రామస్తులు కోరుతున్నారు

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి"

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో ఫిబ్రవరి 5వ తారీఖున ఇద్దరు పాలేరులమధ్య ఘర్షణలో పల్లెల చిరంజీవి(34) అనే వ్యక్తిపై మహిళా దాడి చేయగా మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య పల్లెల జ్యోతి ఫిర్యాదు మేరకు స్థానిక తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ దేవత గొంతేలమ్మ తల్లి ఆశీస్సులతో రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**విజయం న్యూస్ సత్తుపల్లి**

రాబోయే రోజుల్లోగొంతే లమ్మా గ్రామదేవత ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు శనివారం వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో గొంతాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు నేల తాళాలతో వేళాలతోగ్రామదేవత గొంతేలమ్మ తల్లి విగ్రహ, ఆలయ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు అంతకు ముందు ఘనంగా పంచాయతీ ఆఫీస్ నుంచి ఆలయం వరకు తాళమేళాలతో రాజ్యసభ సభ్యులు బండి పార్థరెడ్డి కి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు స్వాగతం పలికారు ప్రతి ఇంటికి ఒక కుటుంబ పెద్ద ఉన్నట్లే, ప్రతి గ్రామానికి పెద్దగా, అందర్నీ సంరక్షించే తల్లిగా గ్రామ దేవత గొంతేలమ్మ తల్లి ఆశీస్సులు అందిస్తుందని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో గ్రామ దేవత గొంతేలమ్మ తల్లి విగ్రహ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో, మేళతాళాలతో ఘన స్వాగతం పలుకగా, ప్రతిష్ట గావించిన అమ్మవారిని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన, కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గారి సౌజన్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సిసి రోడ్ల నిర్మాణ పనులకు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శంకుస్థాపన చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ అభివృద్ధికి కార్యక్రమాలు చేపడతామని, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారి నిధులతో ఇప్పటికే గ్రామంలో కొన్ని సిసి రోడ్లు నిర్మించుకోగా, ఇప్పుడు మరికొన్ని సిసి రోడ్లను రాజ్యసభ సభ్యులుగా బండి పార్థసారథి రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసుకున్నట్లు, మూడు దశలలో కార్యక్రమాలు చేపట్టి పూర్తిస్థాయిలో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరావు జడ్పిటిసి సుమలత గ్రామ సర్పంచ్ బూరుగు నాగేశ్వరావు ఉపసర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి ఎంపీటీసీ భూలక్ష్మి టిఆర్ఎస్ నాయకులు పాల వెంకటరెడ్డి కంటే వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ దొడ్డ శ్రీలక్ష్మి వెంకటకృష్ణారెడ్డి భరణిపాడు సర్పంచ్ మందపాటి సునీత వెంకటరెడ్డి ఆలయ ప్రెసిడెంట్ మేకల వెంకటేశ్వరావు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు



# డివిజన్ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ.




(సత్తుపల్లి-విజయంన్యూస్)

ఈ నెల 20 న సత్తుపల్లి లో జరిగే డివిజన్ మహాసభ పురస్కరణలో భాగంగా శనివారం ఖమ్మంలోని శ్రీశ్రీ హెూటల్ లో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) రాష్ట్ర ప్రెస్ అకాడెమీ ఛైర్మెన్ అల్లం నారాయణ,ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లు డివిజన్ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రారవి,టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,బొల్లం శ్రీను,ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,దుగ్గిదేవర అజయ్ కుమార్, జిల్లా లీడర్ జమ్ముల రాజేష్ రెడ్డి, బొల్లిపోగు సురేష్, గుడిపల్లి నారాయణ,వబిల్లిశెట్టి రామారావు, జె.వెంకటరమణ, నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

## ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్





**(ఖమ్మంరూరల్/కూసుమంచి-విజయంన్యూస్)**

మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్ధలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ఎస్బి ఎసిపి ప్రసన్నకుమార్ రూరల్ ఎమ్మార్వో సుమ, తీర్థాల సర్పంచ్ బాలు, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సై రవి తదతరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీ సర్పంచులకు నిధులు కేటాయించడం లేదు

## ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ గోవిందరావు



**(ఖమ్మం/రఘునాథపాలెం-విజయంన్యూస్)**

ప్రతిపక్షపార్టీల సర్పంచులకు నిధులు కేటాయించడం లేదని సీపీఐ పార్టీకి చెందిన రాఘవాపురం సర్పంచ్ గోవిందరావు ఆరోపించారు. ఖమ్మం సిపిఐ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సర్పంచ్ గోవిందరావు మాట్లాడుతూజాతీయ ఉపాధి హామీ పథకం అమలు కోసం 2023-24 సంవత్సరానికి విడుదల అయిన నిధులు రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. మెటీరియల్ కంపోనేంట్ కింద విడుదల కావాల్సిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. మధిర నియోజక వర్గం లో ఎస్టి ఎస్ సి నిధులు వచ్చిన తమ గ్రామానికి నిధులు ఇవ్వలేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ల పంచాయితి కు నిధులు కేటాయింపులు జరగడం లేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ నిధులు కేటయించాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేయక పోతే పదవులకు రాజీనామా చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాడుతాం అన్నారు. పంచాయితీ లకు నిధులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధి ఏలా సాధ్యం అని ప్రశ్నించారు. సర్పంచ్ లు, గ్రామ పంచాయతీ ల పరిస్థితి బాగాలేదని అన్నారు. ఎన్ ఆర్ ఐ, దాతల ద్వారా చిన్న చిన్న అభివృద్ధి పనులు చేస్తూ గడుపుతున్నామని తెలిపారు. అధికార, ప్రతీ పక్ష పార్టీలు తీవ్రంగా నిధులు రాకుండా అడ్డుపడుతున్నారని, చింతకాని మండలంలో రోడ్లు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. సుడా పరిధి లో ఉన్న ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 8 గ్రామ పంచాయతీ లకు రూపాయి కూడా కేటాయించక పోవడం దారుణమని, అధికారాల,ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాని అన్నారు

# కేటీపీఎస్ ప్రమాద ఘటనపై ఎంపీ నామ ఆరా

**ఖమ్మం, ఫిబ్రవరి 11(విజయంన్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ధర్మల్ పవర్ స్టేషన్ లో శనివారం జరిగిన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫోన్ లో సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన కేటీపీఎస్ కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని నామ అధికారులను కోరారు. కేటీపీఎస్ లో మెయింటినెన్స్ పనులు రిపేర్లు చేస్తుండగా ప్రమాదం జరిగి, ముగ్గురు కార్మికులు గాయపడిన సంగతి తెలిసిందే. విషయం తెలియగానే నామ వెంటనే అధికారులతో పాటు స్థానిక పార్టీ నాయకులతో కూడా మాట్లాడి, క్షతగాత్రులకు అన్ని విధాలా అండగా ఉండి ఆదుకోవాలని, దగ్గరుండి , చికిత్సకు సహకరించాలని కోరారు. క్షతగాత్రులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చికిత్స అందిస్తున్నట్లు ఈ సందర్భంగా కేటీపీఎస్ అధికారులు నామకు వివరించారు.

# మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## -మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్

## -ఖమ్మంలో ఫిబ్రవరి 27, 28న రాష్ట్ర మహాసభలు



**ఖమ్మం, ఫిబ్రవరి 11(విజయంన్యూస్):**

ఖమ్మంలో ఫిబ్రవరి 27, 28న జరిగే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ, మాదిగ ఉపకులాలు, అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ, జాతీయ అధ్యక్షులు దండు సురేంద్ర మాదిగ, మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగలు మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 20శాతం రిజర్వేషన్లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28 తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర సదస్సును మాదిగ, మాదిగ ఉపకులాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాదిగలకు 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీ మర్చిపోయిందని, ఇకనైనా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పేదల అభివృద్ధికి ఇచ్చిన అసైన్డ్ భూములను సంరక్షించాలని, లెదర్ పార్కులను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల, మాదిగ యువజన విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్ మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కాంపెల్లి గోపాలరావు మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, మదిర నియోజకవర్గ ఇన్చార్జి చిర్రా సుబ్బయ్య మాదిగ, ఏనుకూరు మండల అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ, కొనిజర్ల మండల అధ్యక్షులు తడకమల్ల కాటమయ్య మాదిగ, సంజీవరావు మాదిగ, వెంకటేష్, జయరాజు, రవికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ చొరవతో ఎస్టీ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు

## 199 ఎస్టీ పంచాయతీలకు సొంత భవనాలు

## ఒక్కో భవనానికి రూ.20 లక్షలు ఖర్చు

## కేసీఆర్‌కు , మంత్రులు సత్యవతి రాథోడ్ , ఎర్రబెల్లికి నామ కృతజ్ఞతలు

ఖమ్మం, ఫిబ్రవరి 11 : పార్టీ లోక్ సభ నాయకులు , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషి, చొరవ , స్థానిక ఎమ్మెల్యేల సహకారం ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1216 గిరిజన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఎస్టీ.ఎస్.డి.ఎఫ్ (పంచాయతీరాజ్ శాఖ ) పథకం కింద రూ.243.20 కోట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసిందని ఎంపీ నామ శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలన పరమైన అనుమతిని కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిందని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో తాను చేసిన ప్రతిపాదనలకు ఈ నిధులు మంజూరైనట్లు నామ తెలిపారు. ఈ సందర్భంగా నామ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ కు , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి మొత్తం 199 ఎస్టీ గ్రామ పంచాతీయలకు నూతన భవనాల నిర్మానానికి నిధులు మంజూరైనట్లు నామ చెప్పారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఏన్కూరు మండలంలో హిమాంనగర్,మేడపల్లి, మూలపోచారం తదితర 5 ఎస్టీ గ్రామ పంచాతీయలకు ఒక్కోదానికి రూ. 20లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా కామేపల్లి మండలంలో జగన్నాధతండా,లాలాయత్ తండా,తదితర నాలుగు పంచాయతీలకు నిధులు మంజూరు కాగా ఖమ్మం రూరల్ లో ఆరెకోడుతండా, కొణిజర్ల మండలంలో నాలుగు, కూసుమంచి ఆరు, నేలకొండపల్లి మండలం తిరుమలాపురం, పెనుబల్లి మండలం సూరయ్య బంజర

తండ, రఘునాథపాలెం మండలం బదాయత్ తండ, బావోజీతండ తదితర 16 గ్రామ పంచాతీయలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.. సింగరేణి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, తిరుమలాయపాలెం మండలం ఏడు, ఎర్రుపాలెం మండలం ఖంద్రిక గ్రామానికి నిధులు వచ్చాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఆళ్లపల్లి మండలంలో నాలుగు పంచాయతీలకు, అన్నపురెడ్డిపల్లి లో ఒక పంచాయతీ, అశ్వాపురం మండలంలో 5, అశ్వారావుపేట 8, బూర్గంపాడు 3, చంద్రుగొండ రెండు, చుంచుపల్లి 8, దమ్మపేట 6. దుమ్ముగూడెం 3, గుండాల 2, జూలూరుపాడు 5, కరకగూడెం 7, లక్ష్మీదేవిపల్లి 10, మణుగూరు 6, ములకలపల్లి 7, పాల్వంచ 13, పినపాక 10, సుజాతనగర్ 5, టేకులపల్లి 22, ఇల్లెందు మండలంలో ఆరు ఎస్టీ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీ నామ వెల్లడించారు.



# అసెంబ్లీలో భట్టి ప్రశ్నల వర్షం

## -ఏ శాఖను వదలని సీఎల్పీనేత
## -మంత్రులకు, భట్టికి మధ్య వార్



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అసెంబ్లీ సమావేశాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నల వర్షం కురిపించారు. ఆయన ఏ శాఖను కూడా వదల్లేదు. అన్ని శాఖల్లో ప్రశ్నలను సందించారు. ప్రజా సమస్యలను సభ ద్రుష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంలో మైక్ కట్ చేస్తున్న స్పీకర్ పై కూడా సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రభుత్వంలో వంద మంది సభ్యులుండోచ్చు ప్రతిపక్షంలో ఒక్కరే ఉండొచ్చు. కానీ ప్రతిపక్షం గొంతు వినిపించడం ప్రజాస్వామ్యంలో ప్రధానఘట్టం.ప్రధాన లక్షణం. ఈ ప్రధానలక్షణం లేకుండ బంద్ చేస్తే అది ప్రజాస్వామ్యం కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును విదేశీయులకు, డిస్కవరీ చానల్స్ కు అవకాశం ఇస్తారు. కానీ ఆప్రాజెక్టును చూడటానికి ప్రతిపక్షాలకు అశకాశం ఇవ్వరు అని అన్నారు. గోదావరి వరదలతో మునిగిపోయిన పంప్ హౌజ్ లను చూడటానికి కాళేశ్వరం వెళ్లితే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయించారు. ఇదేక్కడి న్యాయం? కనీసం స్థానిక శాసనసభ్యుడు శ్రీధర్ బాబుని కూడ అనుమతించకపోవడం దారుణమని అన్నారు.

ప్రజల సంపదతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు, అవకతవకలు బయటపడుతాయన్న భయంతోనే ప్రభుత్వం మమ్మల్నీ అడ్డుకున్నట్టు అర్దమవుతుందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ ప్రాజెక్టుల వెనుక ఉన్న భూములు ముంపునకు గురువుతున్నాయి. పంటలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారు. ఈ సమస్యకకు శాశ్వత పరిష్కారం చేయాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టకముందు కాంగ్రెస్ హాయంలో చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు దాటుతున్న ఆప్రాజెక్టును పూర్తి చేయకుండ గాలికివదిలేశారని, ఈ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పుడు సాగు నీటిని రైతులకు అందిస్తారో సమధానం చెప్పాలని ప్రశ్నించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించే విధంగా పోరాటం చేసి నిధులు తీసుకురావలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డిపిఆర్ ను కేంద్రానికి సబ్ మిట్ చేస్తే పనులు ఎందుకు ఆగిపోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సూటిగా అడిగారు. జూరాల, కోయిలసాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులను కాంగ్రెస్ కట్టిందేనని, మేం నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే పాలమూరులో నీళ్లు ఫుల్, చేపలు ఫుల్, పంటలు ఫుల్ అయ్యాయి. మేం చేసిన అభివృద్ధిని మీరు కంటిన్యూ చేశారంతే దానినే గొప్పలుగా చెప్పుకుంటే ఎట్లా? అని ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు 8లక్షల ఎకరాలకు సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజీవ్ సాగర్, ఇందిరసాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతరామ ప్రాజెక్టుగా మార్చి 8ఏండ్లు అవుతున్న ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సీతమ్మ ఆనకట్ట కడితే దుమ్ముగూడేం, చర్ల, భద్రచలం మునగకుండ తీసుకునే చర్యలు ఏంటీ అని ప్రశ్నించారు. సీతమ్మ ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్న ప్రభుత్వం ఎకరానికి రూ.8లక్షలు ఇస్తే ఎట్లా? ప్రస్తుతం ధర 30లక్షలు ఉంది, కనీసం 24లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎ.పి ప్రభుత్వం సంఘమేశ్వర వద్ద రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం చేస్తే తెలంగాణలోని కృష్ణా నది ప్రాజెక్టులు ఎడారిగా మారే ప్రమాదం ఉన్నది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని కోరారు. కాంగ్రెస్ హాయంలో ప్రారంభించిన మధ్య తరహా నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తే కాంగ్రెస్ కు మంచి పేరు వస్తుందనే కోపంతో ఆ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండ పెండింగ్ లో పెట్టడం సరికాదని అన్నారు. మున్నేరుపై ముదిగొండ మండలం పండ్రేగుపల్లిలో నిర్మించిన ప్రాజెక్టు 70శాతం పూర్తి అయ్యింది. మిగత 30 శాతానికి నిధులు ఇవ్వకుండ బిఆర్ ఎస్ ప్రభుత్వం అడ్డుకోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ఐటీసీకి మెయింటేనెన్స్ కు నిధులు పెంచాలని, .

నల్లగొండ లో ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రాజెక్టు నిదులు ఇచ్చి పనులు త్వరగా పూర్తి లిచేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో చర్ల శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేస్తామని చెప్పారు. ఇంక పనులు ప్రారంభించలేదని, ఎప్పటిలోగా పూర్తి చేసి సాగు నీరు ఇస్తారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. డిండి ప్రాజెక్టుకు ఏదులా నుంచి ఇస్తారని, వటెం రిజర్వాయర్ నుంచి ఇస్తారన్న ప్రకటనలు వస్తున్నాయి. ఎక్కడి నుంచి నీళ్లు ఇస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ , సింగూర్ నుంచి సంగారెడ్డికి ఎప్పటిలోగా నీళ్లు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని, సాగునీటి ప్రాజెక్టుల కొరకు తీసుకువచ్చిన అప్పులు రాష్ట్రంలో ఏయే ప్రాజెక్టులకు కేటాయించారని అన్నారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ నుంచి ఎన్ని టీఎంసీల నీళ్లను ఎత్తిపోశారు? దానికి అయిన ఖర్చు? ఎంత కరెంట్ చార్జీలు ఎంత? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజధానిలో పట్టపగలు దారుణంగా హత్యలు జరుగుతున్నాయి. ఈ హత్యలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. వీటి నియంత్రణకు కఠినంగా వ్యవహరించాలని కోరారు. 1996 పోలీస్ బ్యాచ్ లో కొందరి పదోన్నతులు ఇచ్చి కొందరికి ఆపారు. ఎందుకు ఆపారని, 2022 పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డులో కొత్త నిబంధనలు తీసుకురావడం వల్ల చాలా మంది పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్తులు నష్టపోతున్నారని ఆందోళన చేసిన ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ను అక్రమంగా అరెస్ట్ చేసి నక్సలైట్ మాదిరిగా చూశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపితే గౌరవించండి. కానీ సంఘ విద్రోహ శక్తలును చూసినట్టు చూడోద్దని అసెంబ్లీకి సూచించారు. 2022లో పోలీస్ రిక్రూట్ మెంట్స్ ఈవేంట్స్ లో 2 క్వాలీఫై అయిన వారికి కూడ మెయిన్స్ రాసే అవకాశం ఇవ్వండి. ఈవేంట్స్ ను డబుల్ చేసి డిస్ క్వాలీఫై చేస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. పోలీసులతో సమానంగా చాలా ఏండ్ల నుంచి పని చేస్తున్న హెూం గార్డులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి పే స్కేల్ అమలు చేయాలని కోరుతున్నానుని అన్నారు. గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 ప్రకారం చాలా మందికి మేలు జరుగుతుందని, గాంధీ ఆసుపత్రిలో ఈ రోజు గడువు దాటిన మందులు పంపిణీ చేయడంతో రోగులు ఆందోలన చెందుతున్నారని ఆరోపించారు. ఆరోగ్య మంత్రి నెలకు ఒక్కసారైన ప్రభుత్వ ఆసుపత్రులను రెగ్యూలర్ గా విజిట్ చేస్తే వైద్య సిబ్బంది నిబద్ధతతో పని చేసే అవకాశం ఉంటుంది.

**ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్తకు చేరుకుంది. రోగులకు చికిత్స ఇబ్బందిగా మారింది. కొత్త బిల్డింగ్ కట్టండి.**

చాలా ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది కొరత ఉన్నది వెంటనే భర్తీ చేయాలని అన్నారు. మనం తినే ఆహార పదర్థాలు అంత కల్తీమయం అవుతున్నాయి. నూనే, కారం, పసుపు, పాలు కల్తీ కావడం వల్ల క్యాన్సర్ రోగులు పెరిగిపోతున్నారు. కాబట్టి క్యాన్సర్ రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్రంలో ఒక కొత్త క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించండి.మన ఊరు-మన ప్రణాళిక, పల్లె ప్రగతి కార్యక్రమాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వకుండ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల సర్పంచ్ లు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ఎక్కి సర్పంచ్లు దర్నాలు చేస్తున్న బిల్లులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. గ్రామ పంచాయతీకి ఇచ్చిన ట్రాక్టర్ ఈఎంఐ చెల్లించకపోవడంతో మధిర మండలం సైదిల్లీపురం సర్పంచ్ పర్సనల్ ఖాతాను ఎస్ బిఐ బ్యాంకు అధికారులు ఫ్రీజ్ చేశారని అన్నారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ వేతనాలు పెంచాలి. పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఏటా ఈజిఎస్ పథకానికి నిధులకు కోత పెడుతున్నందున ఢిల్లీకి ఆఖిలపక్షం తీసుకువెళ్లితే మీరు. మేము కలిసి పోరాడుతాం కదా? ఎందుకు తీసుకువెళ్లడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపిలు పార్లమెంట్ లో ఈ నిధులు కోసం పోరాటం చేస్తున్నారని, మత్స్య కార్మికులకు వలలు, టూ వీలర్ బైక్ లను పెద్ద సంఖ్యలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్స్ అందించి ఐడీ కార్డులు ఇవ్వాలని, గవర్నర్ వద్ద ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. కారణాలు ఎంటనీ ప్రశ్నించారు. ప్రయివేటు యూనివర్శిటీల బిల్లు ఆమోదం రాకుండానే ఆయ విద్య సంస్థలు అడ్మిషన్లు తీసుకున్నారు. ఇందులో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారనుంది. కాబట్టి గవర్నర్ గారి వద్ద ఉన్న బిల్లలకు ఆమోదం జరిగే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి.

# పెట్రో ధరలపై నామ మండిపాటు

**మోయలేని భారాలపై తీవ్ర ఆక్షేపణ**
**ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటీ?**
**కేంద్రాన్ని లిఖితపూర్వకంగా ప్రశ్నించిన**
**బీఆర్ఎస్ లోక్ సభ నాయకులు నామ**



ఖమ్మం, ఫిబ్రవరి 11 (విజయం న్యూస్):
అడ్డూ అదుపూ లేకుండా పెరుగుతూ సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు లోక్ సభలో పెద్ద ఎత్తున మండిపడ్డారు. అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు తగ్గినా గత ఐదేళ్లలో చారిత్రాత్మకంగా అసాధారణమైన రీతిలో పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం వాస్తవం కాదా ? అని కేంద్రాన్ని లిఖితపూర్వకంగా నిగ్గదీశారు. మధ్య తరగతి ప్రజలపై ఇబ్బడిముబ్బడిగా మోయలేని భారాలను వేస్తుండడాన్ని నామ తీవ్రంగా ఆక్షేపించారు. పెట్రో ఉ త్పత్తుల ధరలను తగ్గించ డానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో వివరించాలని పేర్కొన్నారు. ధరల ప్రభావం పేద, మధ్య తరగతి ప్రజలపై విపరీతంగా ఉంటుందని, వీటి ప్రభావం మిగతా రంగాలపై కూడా పడడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి రామేశ్వర్ తెలి సమాధానం ఇస్తూ పెట్రో ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో సంబంధిత ఉత్పత్తుల ధరలతో ముడిపడి ఉన్నాయని చెప్పారు. అధిక అస్థిరత, ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా చాలా దేశాలు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని చెప్పుకొచ్చారు. ధరలను నియంత్రించేందుకు పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించామన్నారు. ద్రవ్యోల్బణం తగ్గించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు.

# అదుపు తప్పి తోటలోకి దూసుకెళ్లిన ద్విచక్ర వాహనం

**ఇరువురికి తీవ్ర గాయాలు**



**నేలకొండపల్లి (విజయం న్యూస్)**
మండల పరిధిలోని బోదలబండ గ్రామంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు అదుపు తప్పి..చెరుకు తోటలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని ముజ్జుగూడెం కు చెందిన షేక్ యాకోబ్మియా, రామచంద్రాపురం గ్రామానికి చెందిన పి.నాగేశ్వరరావు లు శనివారం ద్విచక్ర వాహనం పై నేలకొండపల్లివెళ్తుండగా... బోదులండ శివారు వైకుంఠదామ నిర్మాణం వద్ద నున్న మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి.. పక్కనే ఉన్న చెరుకుతోటలోకి దూసుకెళ్లి అక్కడ ఉన్న పంట కాలువ లో పడటంతో ఇరువురు కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం మేరకు 'నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.